# కలవరం

"ఈమధ్య శ్రీదేవి, మాధురీ దీక్షిత్ నాకన్నా బాగా నటిస్తున్నారన్న విమర్శలు వింటుంటే నాకు నిద్రపట్టడంలేదు... నాకూ సమయం వస్తుంది... నటించి నిరూపిస్తా.." అంటోంది రిషికపూర్ కొత్త ప్రియురాలు జుహీచావ్లా? ఇదొరకం మానసిక కలవరం!

– కృష్ణాజీ





# సంగీత సారథి

కళావేదిక అంతా హడావుడిగా వుంది. ఎందుకంటే ఆ రోజు ఓ ప్రముఖ వ్యక్తికి సన్మానం.

ఆ కార్యక్రమం నిర్వహిస్తున్న కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి భుజంగరావు సంగీత దర్శకుడిని సభకు పరిచయం చేస్తూ

"శ్రీ సుబ్బారావుగారు చిన్నతనం నుండీ సంగీతంలో ఉత్తమాభిరుచిని కలిగి వుండే వారు. ఆయనకు చదువు వంట బట్టకపోయినా, పొట్టకూటి కోసం బక్కెట్ల తయారీ పని చేసినా అదృష్టం ఆయన్ను వెతుక్కుంటూ వెళ్ళింది. అంటూ సుబ్బారావు మెడలో భారీ పూలదండ వేసి, శాలువా కప్పి, ప్రశంసా పత్రం అందించాడు.

ఆ తర్వాత ముందే ప్రకటించినట్లుగా అతని సంగీత కార్యక్రమం ఆరంభం అయింది.

వేదికపై పూర్తిగా తెరకప్పేసిన తర్వాత మెల్లగా సంగీతం ఆరంభం అయింది.

మొదట టొక్కు... టొక్కు... టొక్కు... మంటూ మెల్లగా శబ్దం రావడం మొదలైయింది.

ఆ శబ్దానికి తోడుగా ఈమధ్యనే సూపర్ హిట్ అయిన 'దిక్కుమాలిన మొగుడు' సినిమాలో పాట మొదలైంది

ఈ సందట్లోనే ఓ వ్యక్తి ముందుకు నడుచుకుంటూ వెళ్ళి వేదికపై అడ్డుగా వున్న తెరనుకొంచెం తొలగించి లోనికి చూశాడు. అంతే! అదిరిపోయాడతను.

తెర అవతల ఓ ఇరవై మంది కూర్చొని సిల్వర్ బక్కెట్లు, ఇత్తడి బిందెలకు మాట్లు వేస్తున్నారు. ఇంకొకడు ఎలక్ట్రిక్ రంపంతో రేకుల్ని తాకిస్తూ కర్రర్.. అంటూ శబ్దం చేస్తున్నాడు. ఓ గాడిద తోకకు కట్టిన గులక రాళ్ళ డబ్బాను లాక్కొంటూ వేదికంతా కలియ దిరుగుతోంది. ఈ కార్యక్రమాన్నంతా స్వయంగా పర్యవేక్షిస్తున్నాడు సుబ్బారావు.

కానీ ఈ సహజ సంగీతం గురించి తెలుసుకొన్న ఆవ్యక్తి ఇంకొందరి చెవుల్లో ఈ విషయం ఊదాడు.

కానీ రసజ్ఞులైన తెలుగుప్రేక్షకుల్లో చాలా మంది అన్నారూ. . .

"గాడిదతో కూడా సంగీతం సృష్టిస్తున్న సుబ్బారావు మహాజ్ఞాని. సంగీత ఖని" అని..

–ఎస్. నూర్ అహ్మద్

## నగ్నంగా తిరిగేవారు

'కెనడా' తూర్పు భాగంలో 'గిట్టుగిర్' అనే ఆదిమవాసులు నివసిస్తున్నారు. ఈ తెగవారు తమ ఇళ్ళల్లో నిరభ్యంతరంగా పూర్తి నగ్నంగా తిరుగుతారు. వంటిమీద ఆచ్ఛాదనే వుండదు.

ఈ తెగ వారిలో ఇంటికి వచ్చిన ఏ మగ అతిథికయినా–ఆ యింటిలోని మహిళలలో ఎవరయినా నాలుక బయటపెట్టి చూపిస్తే–దాని అర్థం "రాత్రికి రా–ఈ రోజు నీతో సుఖం పొందాలనుకుంటున్నాను" అని అట. ఇది ఈనాటికీ ఈ తెగ మహిళలు అవలంబిస్తున్న వింత ఆచారం.

–ముద్దా